# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**రాయికోడ్,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి వస్తావా తెలంగాణ న్యూస్ ప్రతినిధి అనీల్ కుమార్ :**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో సోమవారం మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బిఆర్ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లడిన ఉద్యమకారుడు అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అలుపెరగకుండా అలసిపోకుండా కేంద్రం మేడలు వంచి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా సేవచేసి రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించి పేదల ఆకాలి తీర్చిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు.అంతే కాకుండా తెలంగా ణ ప్రజలు కన్న కళలను నిజం చేసిన నాయకుడు అన్నారు. భక్కపల్చని యుద్దబెరి,తెలంగాణ స్వేచ్ఛకు ఊపిరి పోసిన ప్రాణదారీ గా తెలంగాణ రాష్ట్రానికి ఆయనే చరిత్ర కరుడిగా నిలిపోతాడు అని పేర్కొన్నారు.మండల బీఆర్ఎస్ అధ్యక్షులు చేవెళ్ల విఠల్, ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్, ఇందుర్ సొసైటి చైర్మన్ హన్మంతు, కో ఆప్షన్ అబెద్ అలి, వీరాబాద్రేశ్వరా ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సంగమేష్,యూత్ ప్రెసిడెంట్ అంజి,మాజీ సర్పంచ్ లు ప్రవీణ్,హన్మంతు,తదితరులు పాల్గొన్నారు.

# మాదారం మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు.

**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మాదారం గ్రామ ంలో ని శివాలయంలో మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో శివస్వాములతో కలసి ప్రత్యేక పూజలు అభిషేకా లు నిర్వహించారు కెసిఆర్ నిండు ఆయురారోగ్యాలతో ఉండాల ని దేవుని కోరుకుంటున్నానని అన్నారు. ఈ సందర్భంగా సరిత సురేందర్ గౌడ్ మాట్లాడుతు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ 1954 ఫిబ్రవరి 17న మెదక్ జిల్లాలోని చింత మడక గ్రామంలో జన్మించారు.తెలంగాణ రాజకీయాల్లో తిరుగు లేని వ్యక్తి కల్వకుంట్ల చంద్రశేఖర రావు. కేసీఆర్‌గా సుపరిచితు డైన ఆయన రాష్ట్ర రాజకీయాలపై తనదైన ముద్ర వేశారు. అబి మానులు తెలంగాణ జాతిపితగా పిలుచుకునే ఆయన.. బీఆర్ ఎస్ అధ్యక్షుడిగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలను నెరవేరుస్తు పేదల పాలిట దైవం గా కొలుస్తున్నారు అన్నారు, పేదల సంక్షేమం కొరకు ఎన్నో పథకాలను అమలు పరుస్తు ప్రజలల్లో తనదైన ముద్ర వేసుకున్నాడు అని అన్నారు. గడచిన కాలంలో తెలంగాణ అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్ కు దక్కిందన్నారు రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో ప్రతి పేదవాడి గుండెల్లో నిలిచిన మహ నీయుడు ప్రజా బాంధవుడు కేసీఆర్ అని అన్నారు. ఈ సంద ర్భంగా కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ ,హరేందర్ ,దశరథ, నర్సింహా, శ్రీనివాస్ ,వీరేష్ ,ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

# గౌడవెల్లి లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

### మొక్కలు నాటిన సంతోష్ రావు మల్లారెడ్డి
### అనాధ పిల్లతో కలిసి భోజనం చేసిన సంతోష్ రావు మల్లారెడ్డి







**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్:** మేడ్చల్ లో గౌడవెల్లి గ్రామంలో కెసిఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ నేత లు గౌడవెల్లిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా సంతోష్ రావు మల్లారెడ్డి పాల్గొన్నారు మొక్కలు నాటిన అనంతరం గౌడవెల్లి గ్రామంలో మల్లన్న ఆల యంలో కేసీఆర్ కోసం ప్రత్యేక పూజలు చేశారు తదనంతరం కృషి హెూమ్స్ లో ఉన్న అనాధ పిల్లలతో కలిసి సంతోష్ రావు మల్లారెడ్డి జగన్ రెడ్డి భాస్కర్ యాదవ్ మరియు తదితరులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు కేసీఆర్ 110 సంవత్సరాలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని మేడ్చల్ ఎమ్మెల్యే మలా రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ తరఫున విజయం సాధిస్తుందని నిర్మలా రెడ్డి తెలిపారు.



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :** సంగారెడ్డి జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసినటువంటి అభ్యర్థి విజయం ఖాయమని టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి తెలిపారు. సంగారెడ్డి ఎన్జీవో భవన్లో గ్రాడ్యు యేట్లతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడు తూ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభు త్వానికి దక్కుతుందని తెలిపారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభు త్వ పథకాలను వివరించాలని పేర్కొన్నారు. బ్రాడ్ గేట్స్ ఎన్నికల్లో ఎమ్మెల్సీ స్థానాల్లో నిల్చున్నటువంటి అభ్యర్థి మంచి వ్యక్తి కాబట్టి ఆయన్ను కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిపించుకోవాలని సంగారెడ్డి నియోజకవర్గం ప్రజలందరికీ ఆమె తెలిపారు,గ్రాడ్యుయేట్స్ అం దరూ చదువుకున్న వాళ్లే కాబట్టి కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన వారు విజయం సాధిస్తారని కాంగ్రెస్ చేసినటువంటి పనులు కాంగ్రెస్ చేసినటువంటి ఘనత ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. ఇలాంటి అప్పుడు ప్రభుత్వము చేపట్టినటువంటి ప్రతి విజయాలను మనం కూడా జయంతో ఖాయం చేసుకోవాలని ఆమె తెలిపారు. ప్రస్తుతం ఎంతోమంది నిలబడిన వారికి డిపాజి ట్లు కూడా రాకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తప్పకుండా గెలుస్తా రని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు బ్రాడ్ గేట్స్ అందరూ పాల్గొన్నారు.

# కమిషనర్ గారు మవార్డు సమస్యలు పరిష్కరించండి

### కమిషనర్ కి విజ్ఞప్తి చేసిన జకట ప్రేమ్ దాస్





**మేడ్చల్ వాస్తవ తెలంగాణ :** మేడ్చల్ మున్సిపల్ లో ని మూడవ వార్డు లో ఈరోజు ఉదయం పర్యటన చేసినపుడు పలు సమస్య లను స్థానిక ప్రజల నుండి అడిగి తెలుసుకున్నరు ముఖ్యంగా రఘువేంద్ర కాలనీలో రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలు చాలా ఉన్నాయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉంది అని రోడ్డు పైన మురికి నీరు పారుతుంది దాని వలన దుర్వాసన వస్తుంది మురికి వల్ల చుట్టూ ప్రక్కల మా కుటుంబ సభ్యులకు త్రవమైన జ్వరాలు వస్తున్నాయి అని చెప్పారు ఎన్ని సార్లు అదికారులకు చెప్పినా బడ్జెట్ లేదని చెప్తున్నారు అని అంటు న్నారు స్థానికులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు మళ్లీ ఎలక్షన్స్ వచ్చినప్పుడు మా ఓటు బ్యాంకు ఏందో మేం చూపిస్తామని స్థాని కులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.ప్రజలకు కనీస సదుపాయాలు రోడ్డు, వీధి లైట్లు, డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బందులు పడుతున్నారు వారికి కనీస సౌకర్యాలు కల్పించలేని స్థితిలో మనము ఉన్నామా అంటూ మన మేడ్చల్ మున్సిపల్ ఉందా అనే స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దయచేసి మున్సిపల్ కమిషనర్ గారు వెంటనే స్పందించి కాలనీ ప్రజల సమస్యలను తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**సంగారెడ్డి వస్తావా తెలంగాణ న్యూస్ ప్రతినిధి :అనీల్ కుమార్:** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన మంగలి విఠల్ అనే వ్యక్తి ఇల్లు గత వారం రోజుల క్రితం ఇల్లు దగ్ధం కావడం జరిగింది.విషయం తెలుసుకున్న మండల బీఅర్ఎస్ నాయకులు పరామర్శించి బాధిత కుటుంబానికి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైబు పాటిల్,5 వేల రూ.మండల బీఅర్ఎస్ ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్ 5 వేల రూ.మొత్తం ఆర్థిక సహాయం 10 వేల రూ.అందించడం జరిగింది.మానవత్వం చాటుకున్న వారికి బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బస్వరాజు పాటిల్,బిఆర్ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షులు నగేష్,మండల బీసీసెల్ అధ్యక్షులు అంజయ్య,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా ప్రజావాణికి 43 ఫిర్యాదులు



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి తన చాంబర్లో ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 43 మంది సమస్యలను విన్నవించారు ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఎక్కువ శాతం భూములయి రిజిస్ట్రేషన్ లై రేషన్ కార్డుల ఫిర్యాదులు వచ్చినట్టు ఆమె తెలిపారు. ఇలాంటి ఫిర్యాదులున్న సకాలంలో వాటిని పరిష్కరించాలని లేనిపక్షంలో చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆమె తెలిపారు.ప్రతివారం ఇస్తున్నటువంటి కొంతమందికి పని కావడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు వారికి సమా ధానం చెబుతూ మీ సమస్యలు తొందరగా పరిష్కారం అయ్యేలా చూస్తామని ఆమె తెలిపారు.

# వెంకటాయపల్లిలో నీటి సమస్య పట్టించుకోని పంచాయతీ సెక్రెటరీ..





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని వెంకటయపల్లి గ్రామంలో సుమారు 30 ఇళ్లకు తాగునీరు రావడంలేదని తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపిన గ్రామస్తులు గ్రామపంచాయతీ సెక్రటరీ నవనీత కు గ్రామస్థులు ఎన్ని సార్లు మోరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని గ్రామ బిజెపి అధ్యక్షులు ఉప్పరి తిరుపతి తెలిపారు. వెంకటాయపల్లిలోని కుమ్మరి సదాశివ్, కుమ్మరి వెంకటయ్య ,వడ్ల సుదర్శన్, రమేష్ ,తునికి నరసింహులు, స్వామి నరసయ్య ఎస్సీ కాలనీలో సుమారు 15 ఇండ్ల వరకు తాగునీరు రావడంలేదని కొన్ని రోజులుగా తాము అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వారానికి ఒకసారి చెత్త బండి మాత్రమే వస్తుందని దీనివలన వీధులలో ఎక్కడ పడితే అక్కడ చెత్త దర్శనం ఇస్తుందని దింతో గ్రామంలోని పలు కాలనీలలో దుర్గంధం వస్తుందని దీనివలన వ్యాధులకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తాగునీరు రాక. చెత్త బండి వారానికి ఒకసారి వస్తుందని గ్రామ సెక్రెటరీ కి ఎన్ని సార్లు ఫోన్ చేసిన ఆమె పట్టించుకోవడంలేదని తెలిపారు. అధికారులు వెంటనే సందర్శించి గ్రామ సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.

# యూనియన్లకు అతీతంగా కూకట్ పల్లి ప్రెస్ క్లబ్





**కూకట్ పల్లీ ఫిబ్రవరి 17 (వాస్తవ తెలంగాణ) :** (యూనియన్లకు అతీతంగా) ప్రెస్ క్లబ్ కూకట్ పల్లి అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గ చిత్తారమ్మ ఆలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ (యూనియన్లకు అతీతంగా) అధ్యక్షులుగా ఎర్రయాకాయను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులందరికి సంక్షేమ పథకాలు అందజేయడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావును కలిశారు. ఈ సందర్భంగా వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పివి నాగరాజు కుమార్, కిషోర్ చారి, సలహాదారులు మధుసూదనాచారి, అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా దద్దు సురేష్ యాదవ్, కోశాధికారిగా బెల్లం శంకర్ తో పాటు ఉపాధ్యక్షులుగా శ్రీరామ్, ధనుంజయ్ చారి, ఆనందరావు, జాయింట్ సెక్రెటరీ నగేష్, సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చందు, లక్ష్మి, నాగమణి,కార్యవర్గ సభ్యులుగా రవీందర్ రెడ్డి, పబ్లిసిటీ సెల్ కార్యదర్శిగా దుర్గాప్రసాద్, నియమితులయ్యారు. కార్యక్రమంలో జర్నలిస్టులు సురేష్, మహేందర్, చంద్రశేఖర్, అంజి బాబు, వీరారెడ్డి, ,వినీల్ గౌడ్, శ్రీధర్, రంజిత్, ప్రభాకర్ రెడ్డి, కూరాకుల నరసింహారావు, హేమంత్, సునీల్ వినీల్ గౌడ్, వీరేంద్ర, రవీందర్ రెడ్డి, సురేష్,తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మేడ్చల్ లో నిన్నటి హత్య మరువక ముందే మరో హత్య

### మేనమామను చంపిన అల్లుడు



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్:** మేడ్చల్ మున్సిపాలిటీలోని మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కిష్టాపూర్ లో ఫామ్ హౌస్ లో హత్య వెంకటరమణా 35 అనే వ్యక్తిని మెడ కోసి దారుణంగా చంపిన మేనల్లుడు 15 రోజుల వ్యవధిలోనే మేడ్చల్ లో నాలుగు హత్యలు జరగడం మేడ్చల్ పట్టణంలో చర్చనీయాంశంగా మారింది ఎటు చూసినా హత్యలే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న మేడ్చల్ పోలీసులు మరియు క్లూస్ టీం సహకారంతో ఆధారాలు సేకరిస్తున్నారు నిన్న జరిగిన హత్య మరువక ముందే ఈరోజు మరో హత్య జరగడం పట్ల ప్రజలు స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు ఈ హత్యలో మేనల్లుడుతో పాటు ఇంక ఎంతమంది ఉన్నారనేది పోలీసులు విచారణ చేయబడుతున్నారు మిగతా విషయాలు తెలియాల్సి ఉంది.

# ఇంద్రాహిల్స్ నూతన అధ్యక్షుడిగా వెంకట్ నాయక్ ఎన్నిక

**కూకట్ పల్లీ ఫిబ్రవరి 17(వాస్తవ తెలంగాణ ) :** కూకట్ పల్లీ సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ఇంద్ర హిల్స్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా వెంకట నాయక్ ఎన్నికయ్యారు.శ్యామ్ రావు విజిల్ గుర్తుతో వెంకట్ నాయక్ పులి గుర్తులతో పోటీలో నిలబడగా ఆదివారం కాలనీ వార్డు కార్యాలయం లో ఉతండ భరితంగా జరిగిన ఎన్నికల్లో 445 ఓట్లు పోల్ అవగా చెల్లని 3 ఓట్లు తీసేయగా 147 ఓట్లు విజిల్ గుర్తుకు రాగ 296 ఓట్లు పులి గుర్తుకు రావడంతో వెంకట్ నాయక్ 149 ఓట్ల అధిక్యం తో గెలుపొందారు.అనంతరం అయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో కాలనీ ప్రజలు ఎన్నికల్లో ఓట్లు గెలిపించినందుకు, తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవా దాలు తెలిపారు.భాధ్యతయుతంగా కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

# అప్పుల బాధ తాళలేక యువకుడి ఆత్మహత్య...



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన యువకుడు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ శివానందం తెలిపారు. గ్రామానికి చెందిన మామిండ్ల కనక రాజు (30) అప్పుల బాధతో 9న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు.చికిత్స పొంది 15న ఇంటికి రాగా, 16న అస్వస్థకు గురి కావడంతో గాంధీ ఆసుపత్రి కి తరలించారు. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇవాళ మృతి చెందినట్లు వివరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివానందం తెలిపారు.

# అతి కిరాతకంగా భార్యని కొట్టి చంపిన భర్త....

### నిందితుడినిఅదుపులో కి తీసుకున్న : సిఐ రంగాకృష్ణ

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పోతురాజు పల్లి లో దారుణం చోటుచేసుకుంది. మద్యానికి డబ్బులు ఇవ్వలేదని కోపంతో భార్యను కర్రతో కొట్టి హత మార్చిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆదివాసి అశోక్ అతని భార్య శివకాలి ఇద్దరు కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.మద్యానికి బానిసైన అశోక్ నిత్యం మద్యానికి డబ్బులు ఇవ్వాలని భార్యను విధించేవాడు. నిన్న రాత్రి డబ్బులు విషయంలో భార్యాభర్తలకు గొడవ జరగగా మద్యం మత్తులో ఉన్న అశోక్ భార్యను కట్టెతో తల చేతులు కాళ్లపై దాడి చేయడంతో తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఎస్ఐ శివానందం, తూప్రాన్ సిఐ రంగాకృష్ణ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# భజన పాటలతో నిరసన తెలిపిన నల్లవల్లి గ్రామస్తులు




**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో డంప్ యాడికి వ్యతిరేకంగా 13వ రోజు నిరసనలు చేపట్టారు. నల్లవల్లి డంప్ యార్డ్ కి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న దీక్ష శిబిరంలో సోమవారం భజన మండలి సభ్యులు తమ సంఘీభావం తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా భజన మండలి సభ్యులు తమ పాటలతో నిరసన వ్యక్తం చేశారు. డంప్ యార్డ్ వద్దంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, భజన మండలి సభ్యులు,తదితరులు ఉన్నారు.

# తెలంగాణ కర్మయోగి మాజీ సీఎం కేసీఆర్ గారి జన్మదిన వేడుకలు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :**తెలంగాణ సాధకుడు బంగారు తెలంగాణ మాఫికుడు కేసీఆర్ చేసిన అభివృద్ధి నీ ప్రజలందరూ అక్షాంసిస్తున్నారని సంగారెడ్డి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ గారి జన్మదిన వేడుకలు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. టిఆర్ఎస్ పార్టీ సీనుల్లో కలసి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ భారీ కేక్ కట్ చేసి కేసిఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. క్యాంపు కార్యాలయ ఆవరణలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, కెసిఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలందరూ కోరుకుంటున్నారు తెలంగాణ రూపు రేఖలు మార్చిన ఘనత కేసీఆర్ గారిది అని చెప్పుకుంటు న్నారు. మళ్లీ మళ్లీ కెసిఆర్ పాలన కావాలని ప్రజలందరూ కోరుతున్నారు.కెసిఆర్ పాలనలో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిచింది.కెసిఆర్ చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని ఆయన తెలిపారు. పాలనలో విజయాలు. తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం 2014లో రాష్ట్ర ఏర్పాటుకు దూరపడిన తర్వాత రాష్ట్ర అభివృద్ధికి అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టింది. ముఖ్యంగా రైతులకు, మహిళలకు విద్యార్థులకు వృద్ధులకు నిరుద్యోగులకు, సామాన్య ప్రజలకు ప్రయాణం



కలిగించే పథకాలు అమలు చేసింది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆసరా పెన్షన్లు రైతుబంధు రైతు బీమా మిషన్ కాకతీయ వంటి స్కీములు హైదరాబాద్ అభివృద్ధి విషయానికి వస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం పాలన గరం మూలిక సదుపాయాలు పరంగా అమూల్యమైన అభివృద్ధిని సాధించింది. ప్రాజెక్టులు ఔటర్ రింగ్ రోడ్ సమగ్ర వ్యవస్థ అభివృద్ధి మాసాయిపేట ఫుడ్ ప్రాసెసింగ్ పార్క్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు 20 అనేక ప్రాజెక్టులు వేగంగా అభివృద్ధి అయ్యాయి. టిఆర్ఎస్ ఆయంలో హైదరాబాద్ ఐటి రంగంలోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. రెండోసారి ముఖ్యమంత్రిగా విజయం 2018 లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తెగులేని విజయాన్ని సాధించడంతో కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు అభివృద్ధిని మరింత వేగవంతం నడిపిస్తూ, విద్య వైద్యం పారిశ్రామిక రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లారు ప్రజల సంక్షేమం కోసం అనేక కొత్త కార్యక్రమాలను ప్రవేశపెట్టి. తెలంగాణ రాష్ట్రానికి ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. అలాగే సంగారెడ్డి జిల్లా, నియోజకవర్గం బి.ఆర్.ఎస్ కుటుంబ సభ్యుల తరఫున కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ బిక్షపతి, మాజీ టిఎన్జీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిల్ల రాజేందర్. డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, బాలయ్య శివరాజ్ పాటిల్ చింతా గోపాల్ మందుల వరలక్ష్మి మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, మధుసూదన్ రెడ్డి విట్టల్ మాజీ జెడ్పిటిసి మనోహర్ గౌడ్, విజయేందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డాక్టర్ శ్రీహరి మాజీ ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు...

### కేక్ కట్ చేసి తినిపించిన పురం రవి..

**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కళ్ళకల్ గ్రామంలోని బంగారమ్మ దేవాలయం వద్ద సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు పురం రవి ఆధ్వర్యంలో కళ్ళకల్ లో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ కళ్ళకల్ మండల పార్టీ సీనియర్ నాయకులు పురం రవి, తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు పురం రవి ఆధ్వర్యంలో కేక్ ని కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని మాజీ సీఎం కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధకుడు, బంగారు తెలంగాణ సాధకుడు కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలందరూ గుర్తు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చేసిన దినాంతర కృషి భారత ఉద్యమ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుంది 2009లో ఉద్యమం ఉధృతమై దేశవ్యాప్తంగా చర్చనీయాంశమై ప్రత్యేక రాష్ట్రాన్ని మంజూరు చేయకుంటే ప్రాణ త్యాగానికి కూడా వెనకాడనని ప్రకటించిన కేసీఆర్, నిరాహార దీక్ష చేయడంతో కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఒతిడిని ఎదుర్కొంది ఈ ఉద్యమం తీవ్ర స్థాయికి చేరుకొని చివరకు 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించింది. తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం 2014లో రాష్ట్ర ఏర్పాటుకు దోహదపడిన తరువాత రాష్ట్ర అభివృద్ధికి అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి ముఖ్యంగా రైతులకు, మహిళలకు,




నిరుద్యోగులకు, వృద్ధులకు, విద్యార్థులకు, అనేక పథకాలు పెట్టి ఆసరా పింఛన్లు రైతుబంధు రైతు బీమా మిషన్ కాకతీయ మిషన్ భగీరథ దళిత బంధు అన్నపూర్ణ క్యాంటీన్ల హరితహారం కేజీ టు పీజీ ఉచిత విద్య సి టీంసు ఐటీ అభివృద్ధి వంటి పథకాలు ప్రజల్లో జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయి. ఒకటవ తేదీన రాష్ట్రపతి ఆమోదం తెలిపారు దీంతో 2014 రెండవ తేదీన అధికారికంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ది. స్వరాష్ట్రంలో కోట్లా డిసాధించిన తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిగా నియమి తులైన చరిత్రలో చెరగని ముద్ర వేశారు కేసీఆర్. 2014 ఎన్నిక ల్లో టిఆర్ఎస్ అరవై మూడు స్థానాల్లో విజయం సాధించింది. తెలంగాణ రాష్ట్రాన్ని అధికారికంగా ప్రకటించిన రోజే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం విశేషం. ఇక 2018లో ఆరు నెలల ముందే ఎన్నికలు వెళ్లిన కేసీఆర్ మరోసారి విజయం సాధించారు. టిఆర్ఎస్ ఏకంగా 88 స్థానాల్లో గెలిచి విజయం దుందుభిని మోగించింది కేసీఆర్ లాంటి కృషివలుడు ఎక్కడ ఉండడు తెలంగాణలో అని ఆయన నిరూపించారు. ప్రతి పల్లెలో ప్రతి పట్టణంలో కేసీఆర్ అంటేనే విజయభేరీ అని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ప్రజలకు అంత తెలుసు కానీ మళ్ళీ కెసిఆర్ ని ఎన్నుకోవాలని చూస్తున్నారు.పుట్టినరోజు సందర్భంగా కెసిఆర్ గారి నాయకత్వంలో ప్రతి విలేజ్ లోనూ కేసీఆర్ను జ్ఞాపకం చేసుకుంటూ జెండాలు ఎగరవేశారని గులాబీ దండు మళ్ళీ ముందుకు వస్తుందని ప్రభాకర్ భీమ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్,పులా అర్జున్,పంజా బిక్షపతి,మాధవరెడ్డి,శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్వర్లు, ఉదయ్ రంజన్ గౌడ్, లక్ష్మణ్, రేణు కుమార్, ఆంజినేయులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా డప్పుల దరువులతో నిరసన





### రైతు జేఏసీ ఆధ్వర్యంలో రోజుకు రకంగా వినూత్నంగా ర్యాలీ దీక్ష

### 13వ రోజు డప్పులతో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని ర్యాలీ

### 13వ రోజు రిలే నిరాహార దీక్ష లో విశ్వకర్మ సంఘ సభ్యులు దీక్ష

### తహసీల్దార్ కార్యాలయం ముందు డంపింగ్ యార్డ్ ఆపాలని పెద్ద ఎత్తున నిరసన

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో నల్లవల్లి ప్యారా నగర్ ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ వ్యతిరేకంగా రైతు జేఏసీ ఆధ్వర్యంలో వినూతనంగా 13వ రోజు డప్పులతో భారీ సంఖ్యలో మహిళలు




పాల్గొని ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ లో భాగంగా మండల తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు డంపింగ్ యార్డు వ్యతిరేక నినాదలతో వీధి వీదికి తిరుగుతూ నిరసన తెలిపారు 13వ రోజు రిలే నిరాహార దీక్ష లో విశ్వకర్మ సంఘ సభ్యులు దీక్ష నిర్వహించారు డంపింగ్ యార్డ్ ఆపే వరకు తమ నిరసనలు దీక్షలు ఆగవని స్పష్టం చేశారు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటె మా ప్రజాస్వామిక నీరసనను గ్రహించి డంపింగ్ యార్డ్ ఏర్పాటును రద్దు చేసి మమ్మల్ని మా ప్రాంతాన్ని కాలుష్యం నుండి కాపాడాలని అన్నారు. రాబోయే రోజుల్లో నిరసనలు కఠినంగా ఉంటాయాయిని హెచ్చరించారు.

